# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.30-11-2017.**

ది.30.11.2017వ తేది కొన్ని దినపత్రికలలో ఆక్వా ఆందోళనపై పోలీస్ జులుం, తుందుర్రుపై పోలీసు జులుం ఈడ్చేశారు ధర్నాచౌక్‌లో జరిగిన చలో అసెంబ్లీ మత్స్యకారులను మహిళలను పోలీసులు ఈడ్చేశారు అంటూ, అలాగే పోలీసులు విచక్షణా రహితంగా వ్యవహరించినట్లు కొన్ని ప్రచార మాధ్యమాల్లో విజయవాడ పోలీసు శాఖపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి వాస్తవాలను పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము.

ఈ విషయానికి సంబంధించి ఆక్వా ఆందోళన సంభందించి తుందుర్రుకు చెందిన మత్స్యకారులు మహిళా సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు చలో అసెంబ్లీకి పిలుపునివ్వడం జరిగింది. కాని సంబంధిత కార్యక్రమాన్ని శాంతి భద్రతలకు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాంతి యుతంగా ధర్నాచౌక్ వద్ద నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని పోలీసు శాఖ సమ్మతిని తెలియజేయడంతో పాటు అక్కడ తగిన పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు  చేసిన అంశాన్ని ఈ సందర్భంగా గమనించాలి.

ప్రజాస్వామ్యబద్దంగా, చట్టపరంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు పోలీసు శాఖ ఎప్పుడూ పూర్తి సహకారం అందిస్తుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ అయిన భారతదేశంలో ప్రతి వ్యక్తి తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. కాని శాంతి భద్రతలకు విఘాతం కలిగి, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే ఆస్కారం ఉన్న సందర్భాల్లో పోలీసు శాఖ చట్ట ప్రకారం వ్యవహరిస్తుంది.

ది.29.11.2017న పశ్చిమ గొదావరి జిల్లా భీమవరం, తుందుర్రుకు చెందిన మత్స్యకారులు మరియు మహిళలు ఆక్వాపుడ్ పార్కు నిర్మాణాన్ని నిలిపివేయాలని అక్కడ దిగిన ఆందోళన తాజాగా విజయవాడ ధర్నాచౌక్‌కు చేరింది. ఈ క్రమంలో తుందుర్రు, కంసాలి బేతపూడి, జొన్నలగర్వు, గొంతేరు గ్రామల మత్స్యకారులు జీవనోపాధికి విఘాతం కలుగుతుందని దీనిని నిరసిస్తూ మూడేళ్ళుగా సాగిన ఉద్యమం విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నాచౌక్‌కు వద్ద మత్స్య కారులు ఆక్వా ఫుడ్‌పార్కు వ్యతిరేక పోరాట కమిటీ, గొంకేరు పరిరక్షణ కమిటీ, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నాచౌక్‌లో జరిగిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది, పోరాట కమిటీ నాయకులు ధర్నా నిర్వహిస్తూనే చలో అసెంబ్లీకి మత్స్యకారులు మరియు మహిళలు అలంకార్ సెంటర్ వద్ద పెద్ద సంఖ్యలో చేరి ఆందోళనా కార్యక్రమం చేపట్టి, అనంతరం అక్కడి నుండి అసెంబ్లీకి ర్యాలీగా బయల్దేరే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం వలన సామాన్య ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నం చేసినా కొంత మంది పోలీసులను తోసుకుంటూ ముందుకు సాగడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో కొందరు రోడ్డుకు అడ్డుగా భైటాయించడం, పెద్ద సంఖ్యలో ఆందోళనలో పాల్గొన్న వ్యక్తులు ఒక్కసారిగా తోసుకుంటూ ర్యాలీగా అసెంబ్లీ ముట్టడికి వెళ్ళేందుకు ప్రయత్నించడం జరిగింది. ఈ క్రమంలో ముందుకు వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్న వారిని నిలువరించి, వారికి నచ్చజెప్పి అక్కడి నుండి తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

(మిగతాది రెందవ పేజీలో...)

ఆందోళన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న నేపథ్యంలో ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఆందోళన చేస్తున్న కొంత మందిని ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా అక్కడి నుండి పోలీసు వాహనాల్లో తరలించడం జరిగింది. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అదుపు చేసే క్రమంలో మహిళలను జాగ్రత్తగా తీసుకుని వెళ్ళు నిమిత్తం అదుపుతప్పి క్రిందపడిపోయిన మహిళలను మహిళా సిబ్బందిచే వారిని పైకి లేపి తీసుకుని వెళ్ళడం జరిగిందే తప్ప, ఉద్ధేశ్యపూర్వకంగా, విచక్షణా రహితంగా పోలీసులు ప్రవర్తించారనడం సరికాదు.

సాధారణంగా ఇటువంటి ర్యాలీలు, బందులు, ధర్నాల సమయంలో విజయవాడ నగర పోలీసులు మహిళాల పట్ల మరియు వారి గౌరవానికి ఎటువంటి బంగం కలగకుండా చూడటమే కాకుండా వారికి సహాయ సహకారాలు అందిస్తూ సాధ్యమైనంత వరకు మహిళా సిబ్బంద్ది సహకారంతోనే వారిని తరలించడం జరుగుతుందని తెలియజేయుచున్నాము.

సామాన్య ప్రజలపై ప్రభావం చూపి, ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి, శాంతి భద్రతల సమస్యలు కలుగజేసేందుకు ఆస్కారం ఉన్న సందర్భాలలో తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా జరిగిన వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, పూర్తిగా విశ్లేషించి ప్రచురించాలని మా అభిప్రాయం. అలాగే గతంలో కొన్ని ఆందోళనా కార్యక్రమాల సందర్భంగా జరిగిన విధ్వంసరక పరిస్థితులు, పోలీసులపై దాడులు చేసిన ఘటనలు పరిగణలోకి తీసుకోవాలి.

-- xx --